మహా సిటీ

# నమస్తే NRI.నెట్

World Digital News Portal For NRI Telugus

ఆగస్టు, 2021 సంపుటి 11, సంచిక 3

www.namastenri.net



## తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో
# కాకతీయ హెరిటేజ్ సర్క్యూట్ అభివృద్ధికి చర్యలు
3వ పేజీలో...



17వ ఆటా కాన్ఫరెన్స్‌కు ఏర్పాట్లు షురూ... 8వ పేజీలో...



ఆ హీరోయిన్‌లు ఉంటే హిట్టేనా? 13వ పేజీలో...




టోక్యో ఒలింపిక్స్‌లో భారత ప్రతిభకు జేజేలు 4వ పేజీలో...

SAMOOHA
PROJECTS PVT LTD

# SAMOOHA GOLDEN GATE

## PHARMA CITY, HYDERABAD








## Our Projects

- SAMOOHA GREEN PHARMA ONE
- SAMOOHA PHARMA VALLEY
- SAMOOHA GOLDEN GATE
- SAMOOHA PHARMA VILLAGE
- SAMOOHA VAARI SONTHILLU
- SAMOOHA PHARMA AVENUE

CONTACT

**7780698936 / 9652659730**

www.samoohaprojects.com

## తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో

# కాకతీయ హెరిటేజ్ సర్క్యూట్ అభివృద్ధికి చర్యలు

## తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

తెలంగాణ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధిలో భాగంగా రామప్ప దేవాలయ సమీపంలోని చారిత్రక కట్టడాలు, ఆలయాలను సంరక్షిస్తూ కాకతీయ హెరిటేజ్ సర్క్యూట్‌ను అభివృద్ధిచేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. రామప్పకు యునెస్కో నుంచి ప్రపంచ వారసత్వ సంపద హోదా లభించిన నేపథ్యంలో ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా, హెరిటేజ్ తెలంగాణ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన తరువాత మాట్లాడారు. యునెస్కో గైడ్‌లైన్స్ ప్రకారం రామప్ప చెరువు, కాల్వలకు చట్టబద్ధత కల్పించే అంశంపై 2022 డిసెంబర్ నాటికి సమర్పించాల్సిన సమగ్ర నివేదికపై కూడా చర్చించారు. ఆలయంలో కేంద్ర ఆర్కియాలజీశాఖ స్థలం సరిహద్దులను గుర్తించాలని సూచించారు. సమావేశంలో సర్వేఆఫ్ ఇండియా సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్ట్ స్మిత ఎస్‌కుమార్, తెలంగాణ వైఏటీసీ జాయింట్ సెక్రటరీ రమేశ్, హెరిటేజ్ తెలంగాణ ఉన్నతాధికారులు నారాయణ, రాములునాయక్, నాగరాజు పాల్గొన్నారు.

**రామప్ప సందర్శనకు టీఎస్‌టీడీసీ ప్రత్యేక ప్యాకేజీలు**

ప్రపంచ వారసత్వ ప్రదేశంగా యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప సందర్శనకు తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ (టీఎస్‌టీడీసీ) ప్రత్యేక ప్యాకేజీలను రూపొందిస్తున్నది. హైదరాబాద్ నుంచి బస్సులు నడిపేందుకు రెండురకాల ప్రతిపాదనలను సిద్ధం చేసింది. మొదటి ప్యాకేజీలో పర్యాటకులు హైదరాబాద్ నుంచి బయల్దేరి భువనగిరి ఖిల్లాను చూసి అక్కడి నుంచి యాదాద్రి ఆలయ దర్శనం పూర్తి చేసుకొని రామప్పకు వెళ్తారు. రాత్రి అక్కడే లేదా వరంగల్‌లో బసచేసి మరుసటిరోజు తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. రెండో ప్యాకేజీలో హైదరాబాద్ నుంచి మొదట నేరుగా రామప్పకు వెళ్లి తిరుగు ప్రయాణంలో యాదాద్రి ఆలయం, భువనగిరి కోట సందర్శించి రాత్రిలోగా హైదరాబాద్‌కు చేరుకుంటారు. రామప్పకు గతంతో పోలిస్తే విదేశీ పర్యాటకులు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నందున వారిని ఆకట్టుకునేలా ప్యాకేజీలను తీసుకురావాలని టూరిజం శాఖ భావిస్తున్నది. రామప్పతో పాటు రాష్ట్రంలోని ప్రముఖ పర్యటక ప్రదేశాలను కవర్ చేసేలా ఈ ప్యాకేజీలను తీర్చిదిద్దేందుకు కసరత్తు జరుగుతున్నది. అవసరమైతే రామప్ప దగ్గరే వారికి బస ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం పాలంపేటలో ఉన్న 12 గదుల హరితహోటల్‌ను 100 గదులకు విస్తరించాలని ఆలోచిస్తున్నది. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌లకు త్వరలోనే ప్రతిపాదనలు పంపిస్తామని టీఎస్‌టీడీసీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తెలిపారు.





**అనంతగిరి హిల్స్ అభివృద్ధికి చర్యలు**

హైదరాబాద్‌కు సమీపంలో వికారాబాద్ జిల్లాలో ఉన్న అనంతగిరి హిల్స్‌ను అడ్వెంచర్ టూరిజంకు చిరునామాగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ పర్యాటకశాఖ కసరత్తులు చేస్తోంది. ఇందులో భాగంగా రూ.200 కోట్లతో గుర్రపు స్వారీ, డర్ట్ బైక్స్, సైకిల్ ట్రాక్, జిప్ లైన్స్, నేచర్ ట్రెకింగ్ తదితరాలతో భారీ ప్రాజెక్టును నెలకొల్పనున్నది. ఈ ప్రాజెక్టుతో ప్రత్యక్షంగా 500 మందికి, పరోక్షంగా మరో 1,500 మందికి ఉపాధి లభించనున్నది. అనంతగిరి హిల్స్‌లో అడ్వెంచర్ టూరిజం అభివృద్ధిపై ఎంఎం సిటీ సంస్థ ఇటీవలే పర్యాటక శాఖకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ఆ సంస్థ ప్రతిపాదనల మేరకు పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ మనోహర్‌రావు ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం ఇచ్చే నివేదికను పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటామని పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. అడ్వెంచర్ టూరిజం ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టేందుకు చాలా కంపెనీలు ముందుకొస్తున్నాయని చెప్పారు.



# టోక్యో ఒలింపిక్స్‌లో భారత ప్రతిభకు జేజేలు

టోక్యోలో జరిగిన ఒలింపిక్స్ క్రీడలు భారతీయుల మదిలో మధురంగా నిలిచిపోయేలా సాగింది. గతంలో కన్నా ఈ ఒలింపిక్స్‌లో మన భారతీయులు వివిధ పోటీల్లో చూపించిన అసాధారణ ప్రతిభ దేశాన్ని ఆనందంతో పొంగిపోయేలా చేసింది. భారతీయులు సాధించిన పతకాలు మన దేశ ర్యాంక్‌ను మెరుగుపరిచాయి. జులై 23న ప్రారంభమైన ఒలింపిక్స్ ఆగస్టు 8తో ముగిసాయి. అందరినీ అలరించిన క్రీడోత్సవం ముగిసింది. ఈ క్రీడల్లో ఐదు ఖండాలకు చెందిన క్రీడాకారులు తమ తమ దేశాలకు పతకాల పంట పండించాలని ఉవ్విళ్లూరారు. ఒలింపిక్స్‌లో పాల్గొని పతకం సాధించాలనే ఎంతోమంది క్రీడాకారుల కల ఈ పోటీల్లో నెరవేరింది.

కొవిడ్ నేపథ్యంలో ఏడాది వాయిదా పడి, అసాధారణ పరిస్థితుల్లో ప్రేక్షకులను అనుమతించకుండా జరిగిన తొలి ఒలింపిక్ గేమ్స్‌గా టోక్యో ఒలింపిక్స్ గుర్తింపు పొందాయి. గేమ్స్ ప్రారంభానికి ముందు టోక్యోలో ఎమర్జెన్సీ పరిస్థితులు, గేమ్స్ విలేజ్‌లో అథ్లెట్లు కొవిడ్ బారిన పడినా మొత్తానికి రెండు వారాల పాటు ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన ఒలింపిక్స్ పోటీలు ఘనంగా ముగిశాయి. 19 రోజులపాటు మొత్తం ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన ఈ ఆటల పండుగ క్లోజింగ్ వేడుకతో గుడ్‌బై చెప్పింది. ముగింపు సందర్భంగా మరోసారి అన్ని దేశాలకు చెందిన అథ్లెట్లు తమ జాతీయ పతాకాలతో స్టేడియంలోకి వచ్చారు. ఇండియా తరఫున బ్రాంజ్ మెడల్ విన్నర్, రెజ్లర్ భజరంగ్ పునియా త్రివర్ణ పతాకంతో సందడి చేశాడు. కరోనా మహమ్మారి వణికిస్తున్న సమయంలో విజయవంతంగా ఈ విశ్వక్రీడా సంబరాన్ని నిర్వహించిన టోక్యోకు అథ్లెట్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీల్లో అమెరికా 39 స్వర్ణాలు, 41 రజతాలు, 33 కాంస్యాలతో సహా మొత్తం 113 పతకాలు సాధించింది. చైనా 38 పసిడి పతకాలు, 32 రజతాలు, 18 కాంస్యాలతో మొత్తం 88 పతకాలు చేజిక్కించుకుని రెండోస్థానంలో నిలిచింది. ఇక, ఆతిథ్య జపాన్ 27 స్వర్ణాలతో మూడో స్థానంలో నిలవగా, ఆ తర్వాత వరుసగా బ్రిటన్ (22 స్వర్ణాలు), రష్యా ఒలింపిక్ కమిటీ జట్టు (20 స్వర్ణాలు) టాప్-5లో నిలిచాయి. భారత్‌కు పతకాల పట్టికలో 48వ స్థానం దక్కింది. భారత్ ఖాతాలో 1 స్వర్ణం, 2 రజతాలు, 4 కాంస్యాలు ఉన్నాయి. పురుషుల ఫ్రీస్టయిల్ 65 కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించిన రెజ్లర్ భజరంగ్ పునియా భారత బృందం ఫ్లాగ్ బేరర్‌గా ఉన్నాడు. పక్షం రోజుల పాటు ప్రపంచ క్రీడాభిమానులను ఉర్రూతలూగించిన టోక్యో ఒలింపిక్స్‌ను జపాన్ పకడ్బందీగా నిర్వహించింది.



ఈ క్రీడల్లో భారత అథ్లెట్లు ఈసారి అదుర్సేంగా రాణించారు. ఈ క్రీడల్లో భారత్ మొత్తం 7 పతకాలను సాధించింది. ఇందులో ఒక స్వర్ణం, రెండు రజతాలు, 4 కాంస్య పతకాలు సాధించింది. అంతకు ముందు జరిగిన ఒలింపిక్స్‌లో సాధించిన రికార్డును బ్రేక్ చేసింది. 2012 లండన్ ఒలింపిక్స్‌లో భారత్ పతకాలు 6 కాగా ఈసారి ఆ సంఖ్య 7కి చేరింది. పతకాల సంఖ్య కంటే ఈసారి విశ్వక్రీడలు భారత్‌కు ప్రత్యేకంగా నిలిచాయి. హాకీలో మళ్ళీ స్వర్ణయుగం దిశగా అడుగులు పడగా.. గోల్ఫ్‌వంటి క్రీడల్లో భారతీయులు మంచి ప్రతిభ కనబరిచారు.


టోక్యో ఒలింపిక్స్ లో మన దేశానికి మొదటి పతకం వెయిట్ లిఫ్టింగ్‌లో వచ్చింది. మీరాబాయి చాను 49 కేజీల విభాగంలో రజత పతకం సాధించింది. వెయిట్ లిఫ్టింగ్ లో కరణం మల్లీశ్వరి తర్వాత భారత్‌కు ఈ ఈవెంట్ పతకం అందించింది. భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ తెలుగు తేజం పీవీ సింధు మహిళల సింగిల్స్‌లో కాంస్య పతకం సాధించింది. ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన రెండో భారతీయ క్రీడాకారిణిగా రికార్డ్ సృష్టించింది. మహిళా బాక్సర్ లవ్లీనా క్వార్టర్ 69 కేజీల విభాగంలో ఫైనల్‌కు చేరుకుని తన కాంస్య పతకాన్ని సాధించింది. ఒలింపిక్స్‌లో పతకం సాధించిన మూడో భారతీయ బాక్సర్‌గా లవ్లీనా నిలిచింది. భారత దేశానికి నాల్గవ పతకం రెజ్లర్ రవి కుమార్ దహియా అందించాడు. రవి 57 కేజీల ఫ్రీస్టైల్ విభాగంలో రజత పతకం సాధించాడు. ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించిన రెండో భారతీయ రెజ్లర్‌గా రవి కుమార్ దహియా రికార్డ్ సృష్టించాడు. ఈసారి టోక్యో ఒలింపిక్స్ భారత హాకీ జట్టుకి మరిచిపోలేని అనుభూతిని ఇచ్చింది. దేశం మెచ్చుకునేలా చేసింది. 41 ఏళ్ల తర్వాత హాకీ క్రీడలో భారత్‌కు పతకం వచ్చింది. జర్మనీని 5-4 తేడాతో ఓడించి భారత్ కాంస్య పతకం అందుకుంది. పసిడి కోసం పరుగులు తీసిన రెజ్లర్ బజరంగ్ పూనియా సెమీ ఫైనల్స్‌లో ఓడిపోయాడు. కాలి నొప్పి ఉన్నా కాంస్య పతకం కోసం జరిగిన పోరులో బజరంగ్ 8-0తో కజకిస్థాన్‌కు చెందిన డి నియాజ్‌బెకోను ఓడించాడు.




టోక్యో ఒలింపిక్స్‌లో రెజ్లింగ్‌లో భారత్‌కు రెండో పతకం లభించింది. భారత 125 ఏళ్ల కలను నిజం చేస్తూ.. నీరజ్ చోప్రా జావెలిన్ త్రోలో బంగారు పతకం సాధించి చరిత్ర సృష్టించాడు. ఒలింపిక్స్‌లో ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్‌లో భారతదేశానికి ఇదే మొదటి బంగారు పతకం కావడం విశేషం. ఇలా ఎంతోమంది భారత క్రీడాకారుల ఈ పోటీల్లో తమ ప్రతిభను కనబరిచారు. కొంతమంది తృటిలో పతకాలను కోల్పోయారు. మరోవైపు భారత క్రీడాకారుల ప్రతిభను దేశమంతా కొనియాడింది. రాష్ట్రపతి, ప్రధానమంత్రితోపాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర నాయకులు క్రీడాకారుల ప్రతిభను ప్రశంసించారు. ఓటమిపాలైన మహిళల హాకీటీమ్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్వయంగా పలకరించి వారిని సముదాయించి వారిలో ధైర్యాన్ని నింపడం ఎంతోమందిని ఆకర్షించింది. ఏదీ ఏమైనా ఈ టోక్యో ఒలింపిక్స్ మనలో కొత్త ఆశలను కలిగించిందనడంలో ఏమాత్రం సందేహం లేదు.

# చేనేత ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పిస్తాం - కేటీఆర్





తెలంగాణ రాష్ట్రంలో తయారవుతున్న చేనేత ఉత్పత్తులకు ఈ కామర్స్ ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు తెలిపారు. టెస్కో ఆధ్వర్యంలో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాన్ని ఏర్పాటు చేసి చేనేత ఉత్పత్తులకు కొత్తదనం తీసుకువస్తున్నామని చెప్పారు. ఇటీవల చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని పీపుల్స్‌ప్లాజా వేదికగా వారంపాటు ఏర్పాటు చేసిన చేనేత ఎగ్జిబిషన్‌ను కేటీఆర్ ప్రారంభించారు. స్టాళ్లలోని వివిధ రకాల ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీతాంబరం, ఆర్మూర్ చీరల పునరుద్ధరణ, చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం ఏర్పాటు చేసిన ఈ గోల్కొండ వెబ్‌సైట్‌తోపాటు చేనేత ఫ్యాషన్ షోను మంత్రి వర్చువల్‌గా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత చేనేత, జౌళి శాఖ బడ్జెట్‌ను రూ.70 కోట్ల నుంచి రూ.1,200 కోట్లకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. తెలంగాణ నేతన్నలు భారతీయ సాంస్కృతిక వారసత్వానికి, కళలకు వైభవాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ కాటన్, సిల్క్ చీరలు, నారాయణపేట కాటన్, వరంగల్ జరీలు, కరీంనగర్ బెడ్‌షీట్లు తెలంగాణ కళాకారుల అత్యున్నత నైపుణ్యానికి ప్రతీకలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అదుతే చేనేత కళాకారులను గుర్తించి సత్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జాతీయస్థాయి చేనేత ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తోందని, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన చేనేత కళాకారులు కూడా తమ ఉత్పత్తులను ఇక్కడ విక్రయించుకునే వెసులుబాటు కల్పించిందని చెప్పారు. చేనేతమిత్ర పథకం ద్వారా 25,319 మంది చేనేత, అనుబంధ కార్మికుల బ్యాంక్ ఖాతాల్లో ఇప్పటివరకు రూ.13 కోట్ల 34 లక్షలు జమ చేసినట్లు కేటీఆర్ తెలిపారు. చేనేత కార్మికుల రుణమాఫీ పథకం ద్వారా 2010 నుంచి 2017 వరకు తీసుకున్న రుణాలపై రూ.28 కోట్ల 96 లక్షల మేర మాఫీ చేశామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి సోమవారం చేనేత వస్త్రాలను ధరించాలని పిలుపునిచ్చామన్నారు. కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:11 August : 2021 Issue: 3



Editor, Printer, Publisher

**Subba Rayudu**

mahacityeditor@gmail.com

Production

**Gokul Grapixs**

gokulgrapixs@gmail.com

**MAHA CITY**

D.No.22. Flat 101,

Madhuranagar, Ameerpet

Hyderabad-38

Printer

**Karshak Art Printers**

Vidya Nagar, Hyderabad-44


# టీటీడీ స్పెసిఫైడ్ అథారిటీ కీలక నిర్ణయాలు ఇవే..



తిరుమల తిరుపతి దేవస్థానం స్పెసిఫైడ్ అథారిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. అథారిటీ చైర్మన్ జవహర్‌రెడ్డి అధ్యక్షతన తొలిసారి ఈ సమావేశం జరిగింది. తిరుమల అభివృద్ధి పనుల నిధుల కేటాయింపుపై సమావేశంలో చర్చించారు. తిరుమలను కాలుష్య రహిత క్షేత్రంగా మార్చేందుకు 35 ఎలక్ట్రికల్ వాహనాలను కొనుగోలుకు టీటీడీ నిర్ణయం తీసుకుంది. బర్డ్ చిన్నపిల్లల ఆస్పత్రిలో వైద్య పరికరాల కొనుగోలుకు రూ.2.3 కోట్లు కేటాయించాలని నిర్ణయించింది. నెల్లూరు జిల్లాలో సీతారామస్వామి ఆలయ నిర్మాణానికి రూ.80 లక్షలు మంజూరుకు నిర్ణయం తీసుకుంది. త్రిదండి చినజీయర్ స్వామి సూచనల మేరకు 10 ఆలయాల పునర్నిర్మాణం కోసం రూ.9 కోట్లు వినియోగించాలని నిర్ణయించారు. స్వామివారి ప్రసాదానికి వినియోగించే నెయ్యి తయారీలో భక్తుల భాగస్వామ్యం, నవనీత సేవ పేరుతో కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. 2021-22 ఏడాదికి 12 లక్షల డైరీలు, 8 లక్షల క్యాలండర్లు, 2 లక్షల చిన్న డైరీలు ముద్రించాలని నిర్ణయించింది.

# మరోసారి తెరపై జమిలి ఎన్నికల అంశం



ప్రతి ఏడాది దేశంలో ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి. ఇలా రాష్ట్రాల ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలు వేరువేరుగా నిర్వహించడం వలన అధికవ్యయం అవుతున్నది. అంతేకాకుండా అభివృద్ధికి సైతం అవరోధాలు కలుగుతోంది. దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వలన ఒకేసారి ఖర్చు చేస్తే సరిపోతుంది. దేశంలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు కేంద్రం నిధులు కేటాయిస్తే, రాష్ట్రాల్లో జరిగే ఎన్నికలకు ఆయా రాష్ట్రాలు నిధులు సమకూర్చుకోవాలి. అదే అన్ని ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే ఖర్చును కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు సమానంగా పంచుకోవాలి. ఫలితంగా రాష్ట్రానికి కొంత డబ్బు ఆదా అవుతుంది. అంతేకాదు, రాష్ట్రాల్లో సంక్షేమ కార్యక్రమాల నిర్వాహణకు ఇబ్బందులు తలెత్తవు. ఈ ఉద్దేశ్యంతో గతంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలన్నదానిపై అభిప్రాయాన్ని కేంద్రం సేకరించింది. తరువాత ఆ అంశం వెనక్కి వెళ్ళింది. మళ్ళీ ఇప్పుడు జమిలి ఎన్నికల అంశం మ-రోసారి తెరపైకి వచ్చింది. జమిలి ఎన్నికలకు సంబందించిన విషయాలను మరింత మరింత లోతుగా పరిశీలించి జమిలి ఎన్నికలపై ఆచరణాత్మక మార్గసూచిక, నిబంధనలు రూపొందించాలని సూచిస్తూ లా కమిషన్‌కు పంపామని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజుజు పేర్కొన్నారు. విభిన్న వర్గాలతో సంప్రదించిన అనంతరం ఎన్నికల సంస్కరణలపై లా కమిషన్ 244, 255 నివేదికల్లో సిఫార్సులు చేసిందని. ఇవి ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని అన్నారు. దేశంలో తరచుగా ఎన్నికలు నిర్వహించడం వల్ల భారీగా వ్యయ ప్రయాసలు తప్పడం లేదని భావిస్తున్న కేంద్రం.. ఈ దిశగా న్యాయ కమిషన్ చేసిన సిఫార్సులను పరిశీలిస్తున్నట్లు ఇవాళ వెల్లడించింది. దీంతో జమిలి ఎన్నికలపై రాజకీయ పార్టీల్లో మరోసారి ఆశలు చిగురించాయి. కేంద్రం చేసిన ప్రకటనపై వివిధ రాజకీయ పార్టీల్లో మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. అయితే ఎప్పటికల్లా ఈ జమిలి ఎన్నికలు ఉండొచ్చన్న దానిపై మాత్రం కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయలేదు.

# పోలవరం ప్రాజెక్టులో టన్నెళ్ళ తవ్వకం ప్రారంభం

పోలవరం ప్రాజెక్టు పనుల్లో భాగంగా 960 మెగా వాట్ల జలవిద్యుత్ కేంద్రం పనులను వేగవంతం చేసింది. ఈ కేంద్రంలో అత్యంత కీలకమైన 12 ప్రెజర్ టన్నెళ్ల తవ్వకం పనులను ఇటీవల తూర్పు గోదావరి జిల్లా దేవీపట్నం మండలం అంగుళూరు వద్ద మేఘా సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించారు. పోలవరం హెడ్‌వర్క్స్ (జలాశయం) పనులతో పాటు జలవిద్యుత్ కేంద్రం పనులను రివర్స్ టెండరింగ్‌లో దక్కించుకున్న మేఘా సంస్థ జలవిద్యుత్ కేంద్రం పనులను మార్చి 30న ప్రారంభించింది. ఈ పనుల్లో ఇప్పటికే 18.90 లక్షల క్యూబిక్ మీటర్ల కొండ తవ్వకం పనులను పూర్తి చేసింది. జలవిద్యుత్ కేంద్రం పునాది పనులను జలవనరుల శాఖ అధికారులు పర్యవేక్షిస్తుండగా.. విద్యుత్ కేంద్రం నిర్మాణ పనులను జెన్‌కో అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి ఏటా సగటున మూడు వేల టీఎంసీలమేర గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయి. ఈ వరదనీటిని ఒడిసిపట్టి.. ఆయకట్టుకు నీళ్లందించడంతోపాటు భారీగా విద్యుత్ ఉత్పత్తి చేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నిలిపేందుకు ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టింది.

# టీటీడి చైర్మన్‌గా అవకాశం దక్కడం నా అదృష్టం - వై.వీ సుబ్బారెడ్డి



తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి రెండోసారి బాధ్యతలు స్వీకరించిన తరువాత విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సేవ చేసే అవకాశం రెండోసారి కలగడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గత రెండేళ్లుగా సామాన్య భక్తులకు పెద్ద పీట వేస్తూ.. మెరుగైన సౌకర్యాలు కల్పించామని ఆయన తెలిపారు. కరోనా మహమ్మారి కారణంగా ప్రజలంతా ఇబ్బందులకు గురి అవుతున్న సమయంలో దర్శనాలు కూడా కుదించాల్సి వచ్చిందని వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. తిరుమలలో ప్లాస్టిక్ పూర్తిగా బ్యాన్ చేసి పర్యావరణ పరిరక్షణ దిశగా చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. వాయు కాలుష్యాన్ని నియంత్రించే విధంగా డీజిల్ వాహనాలకు బదులుగా ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించనున్నామని టీటీడీ చైర్మన్ వెల్లడించారు. తిరుపతి నుంచి తిరుమలకు వచ్చే భక్తులు ఎలక్ట్రిక్ వాహనాల్లో ప్రయాణించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. వెయ్యేళ్ల కిందట ప్రకృతి సిద్ధ వ్యవసాయం ఆధారంగా పండించిన ధాన్యాలతో శ్రీవారికి నైవేద్యం సమర్పించే వారని, మళ్లీ 100 రోజులుగా తిరిగి ఆ విధానాన్ని అమలు చేస్తున్నామని వివరించారు.

# వైఎస్సార్ నవోదయంతో చిన్నపరిశ్రమలకు ఊతం




కోవిడ్ రూపంలో ముంచుకొచ్చిన సంక్షోభం కారణంగా రాష్ట్రంలో ఒక్క ఎంఎస్ఎంఈ యూనిట్ కూడా మూతపడకూడదన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు విజయవంతమయ్యాయి. రీస్టార్ట్ ప్యాకేజీ కింద రూ.1,110 కోట్ల ప్యాకేజీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో గత ప్రభుత్వం ఐదేళ్లలో చెల్లించాల్సిన పారిశ్రామిక ప్రోత్సాహక బకాయిల కింద రూ.904.83 కోట్లను విడుదల చేయడంతోపాటు ఆయా యూనిట్ల రుణాల కోసం గ్యారంటీగా రూ.250 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసింది. ముఖ్యంగా రీ స్టార్ట్ ప్యాకేజీ ద్వారా ఎస్సీ వర్గాలకు చెందిన 4,093, ఎస్టీ వర్గాలకు చెందిన 810 యూనిట్లు ప్రయోజనం పొందాయి. ఎంఎస్ఎంఈలను ఆదుకోవడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై నమ్మకం పెరగడంతో బ్యాంకులు కూడా వాటిని రుణాలిచ్చి తమ వంతుగా ఆదుకున్నాయి. ఇదిలావుంటే.. ఎంఎస్ఎంఈలకు రెండో ఏడాది పారిశ్రామిక రాయితీలను సైతం ఈ నెల 27న రాష్ట్ర ప్రభుత్వం చెల్లించనుంది. ఎంఎస్ఎంఈ రంగానికి 2020-21 సంవత్సరంలో రూ.39,600 కోట్లను రుణాలుగా ఇవ్వాలని బ్యాంకులు లక్ష్యంగా నిర్ణయించుకోగా.. లక్ష్యాన్ని మించి రూ.40,311.76 కోట్ల రుణాలను మంజూరు చేశాయి. ఇందులోను అత్యధికంగా సూక్ష్మ సంస్థలను ఆదుకున్నాయి. గతేడాది సూక్ష్మ సంస్థలకు రూ.18,674 కోట్ల రుణాలివ్వాలనేది లక్ష్యం కాగా.. రూ.20,598.53 కోట్లను రుణాలుగా ఇచ్చాయి. అలాగే వ్యాపారాలు లేక తీసుకున్న రుణాలు చెల్లించలేక నిరర్థక ఆస్తులుగా మారిపోయిన ఖాతాలను 'వైఎస్సార్ నవోదయం' పథకం కింద పునర్ వ్యవస్థీకరించారు.

# ఎపిలో న్యుమోనియా టీకా కార్యక్రమం



అత్యంత ప్రమాదకరమైన న్యుమోనియా వ్యాధిని నియంత్రించే పీసీవీ (న్యూమోకాకల్ కాంజుగేట్ వ్యాక్సిన్) టీకా కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా నిర్వహిస్తున్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాల్లో ఈ న్యుమోకాకల్ వ్యాక్సిన్ వేస్తునారు. తాజాగా ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోనూ వేయనున్నారు. 2017లోనే ఇది మన దేశంలోకి వచ్చినా.. ఖరీదైనది కావడంతో అన్ని రాష్ట్రాల్లోనూ అందుబాటులోకి రాలేదు. ఇప్పుడు రాష్ట్రంలోని ప్రభుత్వాస్పత్రుల్లో దీనిని ఉచితంగా వేయనున్నారు.

**తొమ్మిది నెలల్లోగా మూడు డోసులు**

బిడ్డకు తొమ్మిది నెలలు వయసు వచ్చేలోగా మూడు డోసులు వేయించుకోవాల్సి ఉంటుంది. పుట్టిన ఆరు వారాల వయసులో ఒక డోసు, 14 వారాల వయసులో రెండోది వేయించుకోవాలి. చివరిగా మూడో డోసు తొమ్మిది నెలల వయసులోగా వేయించుకోవాలి. మూడు డోసులు పూర్తయితే న్యుమోనియా నుంచి పూర్తిగా రక్షణ పొందవచ్చునని వైద్యులు చెబుతున్నారు. మన రాష్ట్రంలో ఏటా 8.90 లక్షల మంది శిశువులు పుడుతున్నట్లు అంచనా. ఇప్పుడు వీళ్లందరికీ ఈ టీకా గొప్ప ఊరటనిస్తుంది.

# 17వ ఆటా కాన్ఫరెన్స్‌కు ఏర్పాట్లు షురూ...

అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) 17వ కన్వెన్షన్ యూత్ కాన్ఫరెన్స్‌ని 2022 జులై 1, 2, 3 తేదీల్లో వాషింగ్టన్ డీసి వేదికగా నిర్వహించనున్నట్టు ఆటా కార్యవర్గం ప్రకటించింది. వాషింగ్టన్ డీసీలో ఉన్న హెర్న్డాన్ వరల్డ్ గేట్ సెంటర్ ఏరియాలో క్రౌన్ ప్లాజా హెూటల్లో జరిగిన ఆటా సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ వేడుకలు నిర్వహించేందుకు వాల్టేర్ ఈ కన్వెన్షన్ సెంటర్‌ని ఎంపిక చేశారు. 17వ ఆటా కన్వెన్షన్ ఏర్పాట్ల కోసం నిర్వహించిన కిక్ ఆఫ్ మీటింగ్ విజయవంతమైంది. హెర్నడోన్ నగరంలో క్రౌన్ ప్లాజా హెూటల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 800 మందికి పైగా తెలుగు వారు పాల్గొన్నారు. మొట్టమొదటి సారిగా ఆటా కాన్ఫరెన్స్, అమెరికా రాజధానిలో 2022 సంవత్సరంలో జులై 1,2,3 తేదీలలో వాల్టర్ యీూ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించనున్నారు . కాపిటల్ ఏరియా తెలుగు సంఘం కాట్స్ కో-హెూస్ట్‌గా వ్యవహరించనుంది. ఈ కార్యక్రమంలో ఆటా 17వ మహా సభల థీమ్ సాంగ్, లోగోను ఆవిష్కరించారు. ఆటా జాయింట్ సెక్రటరీ రామకృష్ణ ఆలా సభ కార్యక్రమాలకు అతిథుల్ని ఆహ్వానించారు. ఎంబసీ ఆఫ్ ఇండియాలో కౌన్సిలర్ అన్షుల్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేసారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభిం చారు. గత 30 సంవత్సరాలుగా అమెరికాలో భారత సంతతి వారికి సేవ చేయడంలో ఆటా సంస్థ ముందంజలో ఉందని పేర్కొన్నారు. ఆటా ప్రెసిడెంట్ భువనేశ్ బుజాల ప్రెసిడెంట్ ఎలెక్ట్ మధు బొమ్మినేని ఆధ్వర్యంలో కాన్ఫరెన్స్ కమిటీలను ప్రకటించారు. ఆటా అధ్యక్షులు భువనేశ్ బుజాల మాట్లాడుతూ కోవిడ్-19 మహమ్మారి తర్వాత అందరిని కలుసుకోవటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మొట్టమొదటిసారిగా డీసీలో కన్వెన్షన్ నిర్వహిస్తున్నామని అమెరికాలోని తెలుగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్న ఈ కార్యక్రమంలో 12000 మందికి పైగా పాల్గొననున్నారని, అందుకోసం సకలసౌకర్యాలు కల్పించ టానికి ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఆటా ప్రెసిడెంట్‌గా ఎన్నిక కాబడిన మధు బొమ్మినేని మహిళలు ఎక్కువ సంఖ్యలో







# వంశీ ఇంటర్నేషనల్, సింగపూర్ సంస్థల ఆధ్వర్యంలో కవిసమ్మేళనం

అంతర్జాతీయ కవి సమ్మేళనాన్ని ఇటీవల అంతర్జాలంపై వంశీ ఇంటర్నేషనల్, శ్రీ సాంస్కృతిక కళాసారథి సింగపూర్, తెలుగు కళా సమితి ఒమన్, సంతోషం ఫిలిం న్యూస్ వారి ఆధ్వర్యంలో



డాక్టర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి అమెరికా సహకారంతో జరిపారు. 12 గంటలపాటు నిర్విరామంగా నిర్వహించిన ఈ అంతర్జా తీయ కవి సమ్మేళనంలో 20 దేశాల నుంచి సుమారు 190 మంది కవులు పాల్గొని తమ కొత్త కవితలు వినిపించారు. డాక్టర్ సీ నారాయణరెడ్డి గారి 90 వ జయంతిని పురస్కరించు కొని ఈ కవి సమ్మేళనం ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమ ముఖ్య నిర్వాహకులు వంశీ రామరాజు అన్నారు. వంశీ ప్రచురణలో ప్రతి సంవత్సరం వస్తున్న "కొత్త కథలు" సంకలనం తరహాలో ఇక నుంచి కొత్త కవిత పేరుతో కవితా సంకలనం తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేవీ రమణ ముఖ్య అతిథిగా ప్రారంభోపన్యాసం అందించారు. గౌరవ అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, ప్రత్యేక అతిథులుగా తెలంగాణ సారస్వత పరిషత్ కార్యదర్శి జె. చెన్నయ్య, వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా అధ్యక్షులు వంగూరి చిట్టెన్ రాజు, ఒమన్ తెలుగు కళా సమితి కన్వీనర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. న్యూజిలాండ్ నుంచి శ్రీలత మగతల, సౌదీ అరేబియా నుండి రావి దీపిక మరియు వివిధ దేశాల తెలుగు సంఘాల అధ్యక్షులు పాల్గొని కవులకు శుభాభినందనలు తెలియజేశారు.





# సింగపూర్‌లో బోనాల పండుగ

సింగపూర్ ప్రభుత్వం నిర్దేశించిన కరోనా నిబంధనల నడుమ బోనాల పండుగను సింగపూర్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న సుంగే కేడుట్ లోని శ్రీ అరస కేసరి శివన్ దేవాలయంలో ఈ వేడుకలు 2021 జులై 25న నిర్వహించారు. సింగపూర్‌లోని తెలంగాణ కల్చరల్ సొసైటీ భౌతిక దూరం పాటిస్తూ భక్తి శ్రద్ధలతో పరిమిత సంఖ్యలో సభ్యులు బోనాలు సమర్పించారు. సమస్త ప్రజలపై ఆ మహంకాళి తల్లి ఆశీస్సులు ఉండాలని భక్తులు కోరుకున్నారు. కరోనా కోరల నుంచి ప్రపంచాన్ని కాపాడాలని సొసైటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐదేళ్ల కిందట తెలంగాణ కల్చరల్ సొసైటీ సభ్యులు సింగపూర్‌కి బోనాల పండుగను పరిచయం చేశారు. ప్రతి ఏడాది సుమారు వేయిమంది భక్తులతో బోనాల ఊరేగింపులో పోతరాజులు, పులి వేషాలు, తొట్టెలలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేవి.




కరోనా నిబంధనలతో సాదాసీదాగా బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఏడాది బోనం సమర్పించిన వారిలో టీసీఎస్ఎస్ ఉపాధ్యక్షులు గర్రెపల్లి శ్రీనివాస్ కస్తూరి, గోనె నరేందర్ రెడ్డి రజిత, సంస్థాగత కార్యదర్శి గడప రమేశ్ స్వాతి మరియు వ్యవస్థాపక మరియు పూర్వ అధ్యక్షులు బండ మాధవ రెడ్డి శ్రీదేవి దంపతులు ఉన్నారు. వీరితో పాటు సొసైటీ అధ్యక్షులు నీలం మహేందర్ మరియు ప్రధాన కార్యదర్శి బసిక ప్రశాంత్ రెడ్డి దంపతులు సొసైటీ తరపున ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా సునీతారెడ్డి, రోజారమణి, గోనే రజిత, జూలూరు పద్మజ, కాసర్ల శ్రీనివాసరావులు వ్యవహరించారు.

# వీసాలకు రెండోసారి లాటరీ... భారతీయ టెకీల ఆనందం

యూఎస్ ఇమ్మిగ్రేషన్ ఏజెన్సీ ఆధ్వర్యంలో హెచ్-1బి వీసాలకోసం దరఖాస్తు చేసుకున్నవారికోసం రెండోసారి కూడా లాటరీ పద్ధతి ద్వారా వారికి వీసాలిస్తామని ప్రకటించడంతో చాలామంది ఐటీ నిపుణులు ఆనందం వ్యక్తం చేశారు. మొదటి లాటరీలో అనుకున్న స్థాయిలో అభ్యర్థులను ఎంపిక చేయలేకపోయినందున.. జులై 28న మరికొందరిని ర్యాండమ్ సెలక్షన్ ప్రాసెస్‌లో ఎంపిక చేసినట్లు తెలిపింది. ఆగష్టు 2 నుంచి ప్రారంభం కాబోయే పిటిషన్ ఫైలింగ్ ప్రక్రియ నవంబర్ 3తో ముగియనున్నట్లు అర్హులైన అభ్యర్థులకు సూచించింది. ఇదిలా ఉంటే వచ్చే ఆర్థిక సంవత్సరానికి గాను (2021 అక్టోబర్ 1-2022 సెప్టెంబర్ 30) హెచ్-1బీ వీసా దరఖాస్తుల రిజిస్ట్రేషన్ చేయించుకున్న వాళ్లలో (ఏప్రిల్ 1 నుంచి 30 దాకా నమోదు చేసుకున్నవాళ్లు) మొదటి లాటరీలో ఎంపిక చేసింది. మొదటి లాటరీలో అనుకున్న స్థాయిలో ఎంపికలు చేయలేకపోయామని, కాబట్టే, ఇప్పుడు రెండో లాటరీ అవకాశం ఇచ్చినట్లు వెల్లడించింది. తద్వారా అదనంగా వందలమంది ఆశావాహ టెక్కీలకు అవకాశం కల్పించనున్నట్లు పేర్కొంది. ముఖ్యంగా ఇది స్టెమ్-ఓపీటీ స్టూడెంట్స్‌కు భారీ ఊరట ఇవ్వనుంది. కాగా, హెచ్-1బీ వీసాలకు విదేశీ వృత్తి నిపుణుల నుంచి అధిక డిమాండ్ ఉన్న సంగతి తెలిసిందే. ఈ వీసాల జారీ విషయంలో సంప్రదాయ లాటరీ విధానాన్నే కొనసాగించాలని జో బైడెన్ ప్రభుత్వం ఇటీవలే నిర్ణయం తీసుకుంది. ప్రతి సంవత్సరం 85,000 కొత్త హెచ్ -1 బీ వీసాలను జారీ చేస్తుంటుంది. తద్వారా చైనీయులకు-భారతీయులకు ఆయా దేశాల ఐటీ సంస్థలకు భారీ ప్రయోజనం చేకూరునుంది. హెచ్-1బీ వీసాలు పొందినవారు అక్టోబర్ 1 నుంచి అమెరికాలో ఉద్యోగాల్లో చేరొచ్చు. ప్రతి ఏడాది విదేశీయులకు 65 వేల హెచ్-1బీ వీసాలు జారీ చేస్తోంది.




వీరు మాత్రమే హెచ్-1బీ క్యాప్ దరఖాస్తు పూర్తి చేయాల్సి ఉంటుంది. అలాగే మరో 20వేల హెచ్-బీ వీసాలు మాస్టర్ క్యాప్(అత్యున్నత విద్యార్హతలు, నైపుణ్యం) కింద ఇస్తోంది.

# భారత ప్రయాణికులపై ఆంక్షలు సడలించిన యుకె



కోవిడ్ నిబంధనలపేరుతో భారత ప్రయాణికులపై ఉన్న ఆంక్షల్ని యూకే సడలించింది. ఇన్నాళ్లూ రెడ్ జాబితాలో ఉన్న మన దేశాన్ని అంబర్ లిస్టులోకి మార్చింది. అంటే వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకున్న భారతీయ ప్రయాణికులు బ్రిటన్ హెూటల్స్‌లో 10 రోజుల క్వారంటైన్ ఉండాల్సిన అవసరం లేదు. పది రోజుల హోంక్వారంటైన్ ఉంటే సరిపోతుందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ అండ్ సోషల్ కేర్ (డీహెచ్ఎస్సీ) వెల్లడించింది. ఇన్నాళ్లూ బ్రిటన్ వెళితే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐసోలేషన్ సెంటర్లలో 1,750 పౌండ్లు (దాదాపు రూ. 1.80 లక్షలు) ఖర్చు చేసి ఉండాల్సిన పరిస్థితి ఉంది. ఇప్పుడు ఆ నిబంధనని తొలగించి హోంక్వారంటైన్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇతర దేశాల్లో కరోనా తీవ్రత ఆధారంగా యూకే ప్రభుత్వం సిగ్నల్ లైట్స్‌లో ఉండే రంగులతో రెడ్, అంబర్, గ్రీన్ అనే మూడు జాబితాలుగా దేశాలను విభజించింది. నిరంతరం ఆయా దేశాల్లో కరోనా తీరుతెన్నుల్ని పర్యవేక్షిస్తూ మూడు వారాలకు ఒకసారి జాబితాల్లో మార్పులు చేస్తుంది. అంబర్ జాబితాలో ఉన్న దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు కచ్చితంగా మూడుసార్లు కరోనా పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. బ్రిటన్‌కు వెళ్లడానికి మూడు రోజుల ముందు ఒకసారి, ఆ దేశానికి చేరిన రోజు లేదంటే రెండు రోజుల్లో మరోసారి, మళ్లీ ఎనిమిది రోజుల తర్వాత మూడో పరీక్ష చేయించుకోవాలి. భారత్‌లో ఉన్న బ్రిటన్ పౌరులు పూర్తిగా వ్యాక్సినేట్ అయితే క్వారంటైన్‌లో ఉండాల్సిన పని లేదు. అయితే స్వదేశానికి వెళ్లిన రెండు రోజుల్లోగా కోవిడ్ పరీక్ష చేయించుకోవాలి. ఇన్నాళ్లూ భారత్‌లో కరోనా రెండో వేవ్ తీవ్రంగా ఉండడంతో రెడ్ లిస్ట్‌లో ఉంది. దీంతో ఇక్కడ నుంచి యూకేకి ఎవరూ ప్రయాణించలేకపోయారు. ఇప్పుడు కేసులు కాస్త తగ్గుముఖం పట్టి వ్యాక్సినేషన్ పెరగడంతో అంబర్ లిస్టులోకి మారుస్తున్నట్లు యుకె అధికారులు వెల్లడించారు.

నమస్తే NRI

ఆగస్టు, 2021



# గ్రీన్ కార్డుల కల నెరవేరేనా....?

అమెరికాలో గ్రీన్‌కార్డు సంపాదించుకోవడం ఆకాశాన్ని అందుకోవడం లాంటిదేనని అంటారు. అన్నీ అవకాశాలు, అర్హతలు ఉన్నవారికి లభించాల్సిన గ్రీన్‌కార్డ్ కోటా కారణంగా గతంలో ఎక్కువమంది భారతీయులకు లభించలేదు. కాని ఇప్పుడు అవకాశం దగ్గరకు వచ్చిందనుకున్న దశలో కొంతమంది కారణంగా అవి అందకపోయే పరిస్థితి కనిపిస్తోంది. దాదాపు లక్ష గ్రీన్‌కార్డులు వచ్చే రెండు నెలల్లోపే మురిగిపొయ్యే ప్రమాదం ఉంది. అమెరికాలో శాశ్వత నివాస హోదా అనుబంధంగా ఉద్యోగ కల్పనకు గ్రీన్‌కార్డులతో అర్హత ఏర్పడుతుంది. అమెరికా కలలు కంటూ గ్రీన్‌కార్డుల కోసం దశాబ్దాలుగా వేచి చూస్తూ ఉన్న భారత ఐటి నిపుణులలో గ్రీన్‌కార్డులు వృధా అయిపోయే పరిస్థితి తీవ్రస్థాయి అసహనం, ఆందోళన కల్గిస్తోంది. ఉద్యోగ ప్రాతిపదికన వచ్చే ఇమిగ్రేంట్లకు ఈ ఏటి గ్రీన్‌కార్డుల కోటా 2,61,500. సాధారణంగా ఉండే 1,40,000తో పోలిస్తే ఇది అత్యధికం. అయితే చట్ట ప్రకారం, నియమ నిబంధనల మేరకు ఈ గ్రీన్‌కార్డు వీసాలు ఈ ఏడాది సెప్టెంబర్ 30 లోగా జారీ కాకపోతే ఇవి శాశ్వతంగా చెల్లకుండా పోతాయని భారతీయ




ఐటి వృత్తి నిపుణులు సందీప్ పవార్ తెలిపారు. గ్రీన్‌కార్డు ఆశావహులుగా ఉన్న వేలాది మంది భారతీయ యువతకు ఇది దురదృష్టకర పరిణామం అవుతుందని వివరించారు. ట్రంప్ నుంచి బైడెన్‌కు అధికార పగ్గాలు చేతులు మారిన దశలో ఇప్పటికీ ఇమిగ్రేషన్, వీసాల వ్యవహారాలు అమెరికాలో నెమ్మదిగా సాగుతున్నాయి. ఇంతకు ముందటి ఆంక్షల పూర్తి స్థాయి ఉపసంహరణ లేకపోవడం, లెక్కకు మించి గ్రీన్‌కార్డులు, హెచ్ 1 వీసాలకు దరఖాస్తులు రావడం, అన్నింటికి మించి వీటి పరిశీలన జారీ వంటి విషయాలపై స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం వంటి పరిణామాలు మొత్తం ప్రక్రియకు చేటుగా మారుతున్నాయి. ఇప్పుడు యుఎస్ సిటిజన్‌షిప్, అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యుఎస్‌సిఐఎస్) వీసాలపై జరుపుతోన్న నిర్వహణ పద్ధతిలోని మందకొడితనంతో ఆమోదిత కోటాకు చెందిన వాటిలో దాదాపు లక్ష వరకూ గ్రీన్‌కార్డులు వృధా కానున్నాయి. దీనితో గ్రీన్‌కార్డుల దశకు దాదాపుగా చేరువ అయిన వేలాది మంది వచ్చే సెప్టెంబర్ చివరి నాటికి తమకు గ్రీన్‌కార్డులు దొరుకుతాయా? లేక ఈ ఏడాదికి కూడా ఇంతకు ముందటి లాగానే నిరీక్షణతోనే కాలంగడపాల్సి ఉంటుందా? అనే ఆందోళనతో ఉన్నారు.

ఇప్పటి అంచనాల మేరకు సెప్టెంబర్ చివరి నాటికి లక్ష గ్రీన్‌కార్డులు కాలం చెల్లిపోవడం ఖాయమనే విషయం స్పష్టం అవుతోంది. ఈ విషయాన్ని ఇటీవలే వీసా వినియోగ విషయాలకు చెందిన విదేశాంగ శాఖలోని అధికారి ఒకరు ధృవీకరించారు. వెంటనే యుఎస్‌సిఐఎస్ కానీ బైడెన్ అధికార యంత్రాంగం కానీ తగు విధంగా సర్దుబాటు చర్యలు తీసుకోకపోతే ఈ ఏడాదికి దక్కే దాదాపు లక్ష గ్రీన్‌కార్డులు అందకుండా ఎవరికి చెందకుండా పోతాయి. ఎక్కువ స్థాయిలో

## గ్రీన్‌కార్డుల వృధాపై కోర్టులో వ్యాజ్యం

గ్రీన్‌కార్డు జారీపై ఇంతకాలం ఎదురుచూస్తూ వస్తున్న తమ సంగతి పట్టించుకోకుండా వీటిని వృధాకానిచ్చే ప్రక్రియపై భారతీయులు, చీనియులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం ఈ గ్రీన్‌కార్డుల వృధాకు పోకుండా చేయాలని కోరుతూ 125 మంది భారత, చైనా దేశస్తులు కోర్టులకు ఎక్కారు. అమెరికాలో ఉద్యోగాలలో ఉంటూ గ్రీన్‌కార్డుల ద్వారా శాశ్వత నివాస యోగ్యత దక్కించుకునేందుకు ఎదురుచూస్తున్న వేలాది మంది తమ చట్టపరమైన అర్హతను అధికార యంత్రాంగపు నిర్లక్ష్యంతో పోగొట్టుకునే పరిస్థితి వస్తోందని ఈ పిటిషన్లలో తెలిపారు.

వస్తాయనుకున్న గ్రీన్‌కార్డుల విషయంలో ఇప్పుడు నెలకొన్న పరిస్థితి అసాధారణం అవుతుందని భారతీయ ఐటి నిపుణులు పవార్ వ్యాఖ్యానించారు. దీనికి సంబంధించిన ప్రశ్నలకు వైట్‌హౌస్‌కు చెందిన అధికారులు ఎవరూ సరైన విధంగా సమాధానం ఇవ్వలేదు.

# ఈ-రూపీ ఆవిష్కరణ

దేశంలో డిజిటల్ పేమెంట్స్‌ను ప్రోత్సహించేందుకు ఎలక్ట్రానిక్ వోచర్ ఈ-రూపీని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల ఆవిష్కరించారు. వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఆయన ఈరూపీ వోచర్‌ను విడుదల చేశారు. డిజిటల్ లావాదేవీలు, నేరుగా నగదు బదిలీ విషయంలో దేశంలో ఈరూపీ కీలకపాత్ర




పోషించనున్నట్లు మోదీ తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీ సాయంతో 21వ శతాబ్దంలో ఇండియా ముందుకు వెళ్తున్న తీరుకు ఈ-రూపీని ఉదాహరణగా భావించవచ్చు అని ఆయన చెప్పారు. దేశంలో డిజిటల్ కరెన్సీని ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్రం ఈ-రూపీని తీసుకువచ్చింది. దీనిని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) అభివృద్ధి చేసింది. దీని ద్వారా, నగదు రహిత, కాంటాక్ట్‌లెస్ చెల్లింపులు చేసే అవకాశం లభిస్తుంది. ప్రస్తుత పేమెంట్ విధానాలకంటే సులభంగా క్యాష్‌లెస్, కాంటాక్ట్‌లెస్‌గా ఉండేలా ఈ-రూపీ పేమెంట్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఈ-రూపీ చెల్లింపులో నగదు చెల్లింపులను క్యూర్ కోడ్ లేదా ఎస్ఎమ్మెస్ స్ట్రింగ్ వోచర్‌ల ద్వారా లబ్ధిదారుడి మొబైల్ ఫోన్‌కి పంపిస్తారు. ఈ వోచర్ లేదా క్యూఆర్ కోడ్‌ను లబ్ధిదారుడు తనకు అవసరమైన చోట వినియోగించుకోవచ్చు.

# తానా తెలుగుతనం-తెలుగుధనం విజయవంతం

## పాల్గొన్న జొన్నవిత్తుల, ఎర్రాప్రగడ రామకృష్ణ, కృతివెంటి శ్రీనివాసరావు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రపంచ సాహిత్యవేదిక అంతర్జాలంలో ఇటీవల నిర్వహించిన తెలుగుతనం-తెలుగుధనం సాహిత్య కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా తానా నాయకులు తెలుగు భాష, సాహిత్య పరిరక్షణకు తానా చేస్తున్న కృషిని వివరించారు. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు తన ప్రారంభ ఉపన్యాసంలో తెలుగు భాష, సాహిత్య పరిరక్షణ కోసం, భావితరాలకు భద్రంగా అందించే కృషిలో తానా కట్టుబడి ఉందని, తన పదవీకాలం లో తానా ప్రపంచ సాహిత్య వేదికను మరింత ఎత్తుకు తీసుకు వెళ్ళడానికి తాను, తన కార్యవర్గం సిద్ధంగా ఉందని అన్నారు. తానా మాజీ అధ్యక్షులు జయశేఖర్ తాళ్లూరి మాట్లాడుతూ.. గత సంవత్సరం మే నెలలో సాహిత్యవేదిక ఆవిర్భావం నుంచి 15 నెలలుగా వివిధ సాహిత్యాంశాలపై ప్రముఖ సాహితీవేత్తల ప్రసంగాలతో ప్రపంచ వేదిక మీద సాహితీ సౌరభాలను విస్తరించడానికి కృషి చేశామని చెప్పారు. తానా ప్రపంచ సాహిత్యవేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం చాలా ఆసక్తిదాయకమైనదని, పాల్గొంటున్న అతిథులందరూ వారి వారి రంగాలలో ఆరి తేరినవారని అందరికీ స్వాగతం పలికారు.

**తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ..** విశిష్ట అతిథిగా పాల్గొన్న కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. కృతివెంటి శ్రీనివాసరావు తన వ్యక్తిగతజీవితంలో ఎన్నో కష్టాలను, సవాళ్ళను ఎదుర్కొని ఈనాడు ఉన్నత స్థితిలో బాధ్యతాయుత పదవిలో ఉండడం తెలుగు వారికి ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. కృతివెంటి శ్రీనివాసరావు 1954లో సాహిత్య అకాడమీ ఆవిర్భవించినప్పటి నుంచి ఇప్పటివరకు సాహిత్య అకాడమీ చేపడుతున్న కార్యక్రమాలను సోదాహరణంగా వివరిస్తూ 24 భాషల్లో విశేష కృషి చేస్తున్న వారికి వివిధ పురస్కారాలు, సాహిత్య ప్రచురణలు, సమావేశాలతో భాష విస్తరణకు నిరంతరం కృషి చేస్తోందని, తెలుగు భాషలో వచ్చిన సాహిత్యాన్ని ఇతర భాషలలోకి అనువదించే అనువాదకులు తక్కువగా ఉన్నారని, ఎక్కువ మంది ముందుకు వస్తే తెలుగు సాహిత్యం ఇతర భాషల్లోకి చేరడం సులభం అవుతుందని అన్నారు. లబ్ద ప్రతిష్టులైన సాహితీవేత్తల జీవిత విశేషాలను వివరిస్తూ వీడియో ఫిలిమ్స్ తెలుగు కవుల మీద తక్కువగా ఉన్నాయని ఆ దిశలో ఇంకా ఎక్కువ కృషి జరగాలనీ, సాహిత్య అకాడమీ వెబ్సైటులో మన తెలుగు భాషలో కొన్ని పేజీలు ఉండాలని, అవి రూపొందించే దిశలో దానికి కావలసిన సాంకేతిక సహకారం అందించడానికి తానా సంసిద్ధంగా ఉన్నదని డా. తోటకూర తెల్పినప్పుడు డా. కృతివెంటి సానుకూలంగా స్పందిస్తూ కేంద్ర సాహిత్య అకాడమీతో కలిసి తానా ప్రపంచ సాహిత్యవేదిక ద్వారా కొన్ని కార్యక్రమాలు చేయవచ్చని ఆహ్వానించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రముఖ తెలుగు వేదకవి, సినీ రచయిత శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు గారి "పాట-పద్యం-పేరడీ-ప్రశ్న" అనే అంశంపై రెండు గంటలపాటు సాగిన సాహిత్య ప్రసంగం ఆద్యంతం ఛలోక్తులతో, ఆలోచనలు రేకెత్తిస్తూ అందరినీ ఆకట్టుకుంది.

**కవి జొన్నవిత్తుల కలం నుండి వెలువడిన ఎన్నో సినీ గీతాలలో కొన్నింటిని..** ఉదాహరణకు పూర్తి సంస్కృతంలో రాసిన డిస్కో గీతం, సప్త స్వరాలపై రాసిన గీతం, భద్రాద్రి రాముడితో సహా అందరి దేవుళ్ళమీద రాసిన గీతాలు, తెలుగు భాష వైభవంపై రాసిన గీతాలు, టోక్యో ఒలింపిక్ పోటీల సందర్భంగా జపాన్ దేశంలో సూర్య నమస్కారాలు చేస్తుండడంపై స్పందించి రాసిన పాట, తానా ప్రపంచ సాహిత్య వేదిక కోసం నిర్వహించే భారతదేశ స్వాతంత్ర్య అమృతోత్సవ వేడుకల కోసమై రాసిన పాటను, మరి కొన్ని ప్రత్యేక సందర్భాలలో రాసిన పాటలను ప్రేక్షకులతో పంచుకోగా అందరూ అభినందనలతో స్వాగతించారు. అక్షర నాదం, స్వరనాదం రెండూ ఏకీకృతమై వ్యక్తమయ్యే పద్య రసభావన శ్రోతలను ఆకట్టుకొని వారి మనసులను రంజిల్లింప చేసే శక్తి పద్యాలకు ఉందని అందుకే అవి అందర్నీ ఆకర్షిస్తాయన్నారు. వివిధ సినిమాల కోసమై రాసిన ఘటోత్కచుడు మీద, పాండవుల మీద, రావణాసురుడు మీద, యముడు మీద పద్యాలు, దుబాయ్ దేశం పర్యటించినపుడు వారి సంస్కృతిలో భాగమైన బెల్లి డాన్స్ చూసినప్పుడు మరియు సింగపూర్ దేశంలో రోప్ వే పై ప్రయాణించినప్పుడు కల్గిన స్పందనతో రాసిన పద్యాలు, దర్శకేంద్రులు కె. రాఘవేంద్రరావు, ఎన్.టి. రామారావు, అక్కినేనిలపై రాసిన పద్యాలను రాగయుక్తంగా పాడగా అవి అందర్నీ విశేషంగా ఆకట్టుకున్నాయి.

**ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు డా. ఎర్రాప్రగడ రామకృష్ణ** - మాట్లాడడం ఒక కళ అని, మనం మాట్లాడే మాటలు పలువుర్ని ఆకట్టుకునే విధంగా ఎలా ఉండాలి, ఒకే మాట పలు ప్రాంతాలలో ఎలాంటి విపరీతమైన అర్థాలకు దారి తీస్తుంది, కొంచెం శ్రద్ధ వహిస్తే అందరూ బాగా మాట్లాడే అవకాశం ఉంటుంది అని "మాట తీరు" అనే అంశంపై అద్భుతంగా ప్రసంగించారు. తానా ఉత్తరాధ్యక్షులు నిరంజన్ శృంగవరపు మాట్లాడుతూ ఘన చరిత్ర కల్గిన తెలుగు భాష, సాహిత్య వైభవాలను పరిరక్షించి పరివ్యాప్తి చేయడం, తెలుగు కవులు, కళాకారులను ఆదరించడంలో తానా ఎల్లప్పుడూ ముందు వంసలో ఉంటుందని, తానా ప్రపంచ సాహిత్య వేదికను బలోపేతం చేయడంలో కృషి చేస్తున్న వారందరికీ, హాజరైన అతిథులకు, ప్రసారం చేసిన వివిధ ప్రసార మాధ్యమాల వారికి, వీక్షకులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.



# విల్లాలకు తగ్గని డిమాండ్... భూములకు డిమాండ్



హైదరాబాద్ చుట్టుప్రక్కల ఇప్పుడు విల్లాల నిర్మాణాలు జరుగుతుండటంతో అక్కడి భూములకు బాగా డిమాండ్ పెరిగింది. దీంతో ఆ ప్రాంతాల్లో భూములను కొనుగోలు చేయడం వల్ల మంచి లాభాలను సంపాదించవచ్చని చెబుతున్నారు. ప్రస్తుతం అవుటర్ రింగ్‌రోడ్డు గ్రోత్ కారిడార్ బయట స్థలాలు అందుబాటు ధరలో ఉన్నాయి. కొత్త వెంచర్లలో రూ.12 వేల నుంచి చెబుతుంటే పాత వెంచర్లలో రూ.పదివేలు, అంతకంటే తక్కువ ధరకే కొన్ని ప్రాంతాల్లో స్థలాలు దొరుకుతున్నాయి. వచ్చే ఐదు పదేళ్లలో ఇల్లు కట్టుకోవాలనుకునే వారికి, పిల్లల భవిష్యత్తు దృష్ట్యా దీర్ఘకాలిక పెట్టుబడి పెట్టాలనుకునే వారికి, బడ్జెట్ శ్రేణిలో స్థలాలు గ్రోత్ కారిడార్ వెంట భూములను కొనుగోలు చేయడమే ఉత్తమమని చెబుతున్నారు. అవుటర్‌కు అలు ఇటు ఒక కిలోమీటరు పొడవునా గ్రోత్ కారిడార్ ఉంటుంది. ఇందులో వాణిజ్య, వ్యాపార, విద్యా నివాస, వినోద కేంద్రాలను వేటినైనా నిర్మించుకోవచ్చు. మల్టీజోన్‌గా ఉండటంతో డిమాండ్ అధికంగా ఉంది. ఇప్పటికే వీటిలో లేఅవుట్లు వేసి చాలాకాలం క్రితమే స్థలాలు విక్రయించారు. ఇప్పుడు అక్కడ నిర్మాణాలు వస్తున్నాయి. అవుటర్‌కు ఇరువైపులా గ్రోత్‌కారిడార్‌లో ఇదే పరిస్థితి, బడ్జెట్‌లో దొరకాలంటే గ్రోత్‌కారిడార్ బయట వరకు వెళ్లాల్సిందే. ఫార్మాసిటీ పేరుతో ఎక్కువగా రియల్ వ్యాపారం ఈ ప్రాంతాల్లో జరుగుతోంది. అవుటర్‌లో ప్రధాన కూడళ్లుగా ఉన్న శంషాబాద్, తుక్కుగూడ, బొంగుళూరు, పెద్ద అంబర్‌పేట కేంద్రాల నుంచి ఎనిమిది నుంచి పదికిలోమీటర్ల దూరంలో ఎక్కువగా నివాస వెంచర్లు అందుబాటులో ఉన్నాయి. దాదాపు అన్ని హెచ్‌ఎండీఏ వెంచర్లే. విజయవాడ జాతీయ రహదారి, నాగార్జున సాగర్ రహదారి, శ్రీశైలం, బెంగళూరు జాతీయ రహదారులకు ఈ వెంచర్లు ఐదారు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. మహేశ్వరంలో హార్డ్‌వేర్ పార్కు రావడంతో రహదారుల విస్తరణ భవిష్యత్తులో ఇక్కడికి చేరువలో రాబోయే టౌన్‌షిప్పు ప్రాజెక్టుతో ప్రాంతం రూపురేఖలు మారిపోతాయని అంచనా స్థిరాస్తి వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక్కడ సైతం అవుటర్‌కు అప్రోచ్, రోడ్డుకు దగ్గరలో ఉన్న స్థలాలు ఎక్కువ ధర పలుకుతున్నాయి.

**ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ 13 చోట్ల మినీ పట్టణాలు**

హైదరాబాద్‌కు మణిహారంలా మారిన ఔటర్ రింగు రోడ్డు చుట్టూ మినీ పట్టణాల అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం ఉండటంతో, పనిచేసే చోటే నివాసం ఉండేలా అందుకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గ్రేటర్‌పై అన్ని విధాలుగా ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలోనే సమాంతరంగా అభివృద్ధి కేంద్రాల నిర్మాణం అత్యవసరమని ప్రభుత్వం గుర్తించింది ఇందులో భాగంగానే నగరంతో సంబంధం లేకుండా ట్రాన్సిట్ ఓరియంటెడ్ గ్రోత్ సెంటర్లుగా పిలిచే మినీ పట్టణాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 158 కిలోమీటర్లు ఉన్న ఔటర్ రింగు రోడ్డు చుట్టూ మొత్తం 19 ఇంటర్ ఛేంజ్‌లు ఉండగా, అందులో 13 చోట్ల అన్ని వర్గాలకు అనువైన ప్రాంతాలను మినీ పట్టణాలుగా ఏర్పాటు చేయవచ్చని గుర్తించారు. దానిలో భాగంగానే ఆదిబట్ల, బొంగుళూరు, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, కీసర, కోకాపేట, మేడ్చల్, పటాన్‌చెరు, పెద్ద అంబర్‌పేట, శామీర్‌పేట, తెల్లాపూర్, తుక్కుగూడ, తిమ్మాపూర్‌ల వద్ద ఈ రవాణా ఆధారిత అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. నగరంపై ఒత్తిడి తగ్గడంతో పాటు స్థానికంగా ఉండే వారికి స్వయం ఉపాధి, భవిష్యత్‌లో పెరిగే జనాభా దృష్ట్యా ఉద్యోగం, నివాసాలకు దోహదపడనుంది.

# భారత్‌లో రియల్ ఎస్టేట్ మార్కెట్...2030కి లక్షకోట్ల డాలర్లు



భారత రియల్ ఎస్టేట్ మార్కెట్ ప్రతి సంవత్సరం పెరుగుతూ వస్తోందని, 2030 నాటికి ఇది లక్ష కోట్ల డాలర్ల (రూ.75 లక్షల కోట్లు) స్థాయికి చేరుకుంటుందని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి దుర్గాశంకర్ మిశ్రా అన్నారు. పెరుగుతున్న డిమాండ్‌కు తోడు, గడిచిన ఏడేళ్లలో చేపట్టిన ఎన్నో సంస్కరణలు (రెరా తదితర) రియల్ ఎస్టేట్ మార్కెట్ పెరగడానికి ఉపయోగపడ్డాయన్నారు. ఈ రంగంలో ఉపాధి పొందుతున్న వారి సంఖ్య కూడా 2019 నాటికి ఉన్న 5.5 కోట్ల నుంచి 2030 నాటికి 7 కోట్లకు పెరుగుతుందన్నారు. రియల్టీ రంగంపై సీఐఐ నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నమూనా అద్దెచట్టాన్ని వీలైనంత త్వరగా అమలు చేయాలని రాష్ట్రాలను కోరినట్టు చెప్పారు. ఈ చట్టానికి కేంద్ర కేబినెట్ గత నెలలోనే ఆమోదం తెలియజేసింది. కరోనా రెండు విడతల్లోనూ రియల్ ఎస్టేట్ పరిశ్రమపై గట్టి ప్రభావం పడిందన్న ఆయన అయితే ఇప్పుడు మళ్ళీ మార్కెట్‌లో డిమాండ్ పెరగడంతో రియల్ ఎస్టేట్‌రంగం కోలుకున్నట్టు చెప్పారు. 2021-22 మొదటి మూడు నెలల్లో (ఈ ఏడాది ఏప్రిల్-జూన్) రియల్ ఎస్టేట్ మార్కెట్లో డిమాండ్ క్రితం ఏడాది ఇదే కాలంతో పోలిస్తే పెరిగినట్టుగా పలు నివేదికలను ప్రస్తావించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో ఈ రంగం కీలకమైనదనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఈ రంగానికి ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చినట్టు వివరించారు. పట్టణాల్లోని జనాభా ప్రస్తుతం ఉన్న 46 కోట్ల నుంచి 2051 నాటికి 88 కోట్లకు పెరుగుతుందన్నారు. కనుక రియల్ ఎస్టేట్ పరిశ్రమ భారీగా వృద్ధి చెందేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు.

# ఆ హీరోయిన్‌లు ఉంటే హిట్టేనా?



సినిమారంగంలో సెంటిమెంట్‌కు మంచి ప్రాధాన్యం ఇవ్వడం మామూలే. టాలీవుడ్‌లోనే కాదు... బాలీవుడ్, కోలీవుడ్ ఇతర రంగాల్లో కూడా ఈ పరిస్థితి కనిపిస్తుంటుంది. తాజాగా బాలీవుడ్ లో ప్రస్తుతం ఆలియా భట్, ప్రియాంక చోప్రా, కత్రీనా కైఫ్ టాప్ హీరోయిన్స్‌గా ఉన్నారు. వీళ్లు ఏ సినిమాలో నటిస్తే ఈ సినిమాకు విపరీతమైన క్రేజ్ ఏర్పడుతోంది. దాంతో ఆ సినిమా హిట్టవడం ఖాయమంటున్నారు. నటన, డ్యాన్స్, ఫైటింగ్ అనే తేడా లేకుండా అన్నింట్లో వీరు ఇరగదీస్తారన్నది ఓ కారణం. అయితే ఈ ముగ్గురు ఒకే సినిమాలో కనిపించబోతున్నారు. వీరిని డైరెక్ట్ చేయడం కోసం ఫర్హాన్ అఖ్తర్ చాలా ఏళ్ల తరువాత మళ్లీ దర్శకుడిగా మెగాఫోన్ పట్టుకోబోతున్నాడు.'జీ లే జరా' సినిమాని ఎక్సెల్ ఎంటర్టైన్మెంట్స్ తో టైగర్ బేబీ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మించనుంది. ముగ్గురు టాప్ బ్యూటీ అఖ్తర్ రోడ్ ట్రిప్ మూవీ 'జీ లే జరా'లో హల్ చల్ చేయనున్నారు. గత కొంత కాలంగా బాలీవుడ్ మూవీస్ కు దూరంగా ఉంటోన్న మిసెస్ జోనాస్ కూడా ఈసారి హిందీ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం విశేషమనే చెప్పాలి. ఇక బాలీవుడ్ లో ప్రస్తుతం టాప్ స్టార్స్ కొనసాగుతోన్న ఆలియా, కత్రీనా కూడా స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారు. ముగ్గురు బ్యూటిఫుల్ హీరోయిన్స్ ఒక్క చోట చేరటం మరింత ఆసక్తి కలిగిస్తోంది.

## అల్లు అర్జున్‌తో రొమాన్స్ చేయనున్నవారెవరు?

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వంలో పుష్ప సినిమా చేస్తున్నాడు. గంధపు చెక్కల స్మగ్లింగ్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమా రెండు పార్టులుగా రిలీజ్ కాబోతోంది. మొదటి పార్ట్ డిసెంబర్ 25న రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా తర్వాత వేణు శ్రీరామ్ దర్శకత్వంలో అల్లు అర్జున్ సినిమా ఐకాన్ సినిమా చేయబోతున్నాడని టాక్ నడుస్తుంది. ఈ ఇద్దరి కాంబినేషన్ లో సినిమాను నిర్మించేందుకు దిల్ రాజు ఎప్పుడో రెడీ అయ్యాడు. పుష్ప పార్ట్ వన్ తర్వాత ఐకాన్ సినిమాకి డేట్స్ కూడా అల్లుఅర్జున్ ఇస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ సినిమాలో ఇద్దరు భామలతో అల్లు అర్జున్ నటించనున్నడట. ఒకరు పూజా హెగ్డే కాగా మరొకరు రష్మిక మందన్న అని తెలుస్తుంది. పూజా హెగ్డే గతంలో అల్లు అర్జున్ తో డీజే, అలా వైకుంఠపురములో సినిమాలు చేసింది. రష్మిక మందన ప్రస్తుతం పుష్ప సినిమాలో నటిస్తోంది.

## పవన్ త్రివిక్రమ్ సినిమా కొత్త పిక్చర్ వైరల్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రలలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ భీమ్లా నాయక్ పాత్రలో నటించనుంది. అయితే తాజాగా పవన్ కళ్యాణ్-త్రివిక్రమ్ సెట్ లో కలిసి ఉన్న ఒక ఫోటో ఇప్పుడు సోషల్ మీడియా లో వైరల్ అవుతోంది. అందులో టీ గ్లాస్ పట్టుకుని పోలీస్ డ్రెస్ లో త్రివిక్రమ్ తో ఫోటోలో కనిపించాడు. ఈ సినిమాకు తమన్ సంగీతం అందిస్తుండగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కథ, మాటలు అందిస్తున్నారు.



## బంగార్రాజు సినిమాకు అంతా రెడీ..

అక్కినేని నాగార్జున హీరోగా కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో విజయవంతమైన సోగ్గాడే చిన్ని నాయన చిత్రాన్ని సీక్వెల్‌గా తెరకెక్కించేందుకు అంతా సిద్ధం చేసుకుంటున్నారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించడంతో పాటు కలెక్షన్లు కూడా బాగా రాబట్టింది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ గా బంగార్రాజు సినిమాను తెరకెక్కించబోతున్నారు కళ్యాణ్ కృష్ణ. ఈ సినిమాలో నాగార్జునతో పాటు నాగచైతన్య కూడా నటించబోతున్నారు. మనం తర్వాత ఈ ఇద్దరూ కలిసి నటిస్తున్న సినిమా ఇదే. ఈ సినిమాలో నాగచైతన్యకు జోడిగా ఉప్పెన సినిమా హీరోయిన్ కృతిశెట్టి నటించబోతోంది. అయితే తాజా సమాచారం ప్రకారం ఈనెల 20నుంచి ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కాబోతున్నట్లు తెలుస్తోంది. ఈ షూట్ కోసం ఒక ప్రత్యేకమైన సెట్‌ను కూడా వేశారట. ఈ షెడ్యూల్‌లో నాగార్జున, రమ్యకృష్ణపై సీన్స్ తెరకెక్కించనున్నారట. మరి ఈ సినిమాతో నాగార్జున ఎలాంటి హిట్ కొడతాడో చూడాలి.



## ద్విభాషా చిత్రంలో రష్మిక మందన్న

టాలీవుడ్‌లో తొలిసినిమా విజయంతోనే హీరోయిన్ రష్మిక మందన్న బిజీ అయిపోయింది. వరుస అవకాశాలు వచ్చాయి. ప్రస్తుతం హిందీ, తమిళ సినిమాల్లో కూడా నటిస్తోంది. కార్తీ హీరోగా వచ్చిన సుల్తాన్ సినిమాతో తమిళ ఇండస్ట్రీలోకి కూడా అడుగుపెట్టారు రష్మిక. ఇప్పుడు తమిళ హీరో శివ కార్తికేయన్‌తో ఓ సినిమా చేయబోతుంది రష్మిక. ఇది ద్విభాషా చిత్రమట. జాతిరత్నాలు సినిమా డైరెక్టర్ అనుదీప్ ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నారు. నారాయణదాసు నారంగ్ పుస్కురు రామ్మోహన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందించబోతున్నారట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి అధికారిక ప్రకటన రానుందని సమాచారం.







## సోడా శ్రీదేవి ఎవరు?

తెలుగు సినీరంగంలో అతి కొద్దిమంది మాత్రమే అపజయాలను, హిట్‌లను లెక్కచేయకుండా సినిమాలు చేసుకుంటారు. అలాంటివారిలో సుధీర్ బాబు కూడా ఉన్నారు. సుధీర్ బాబు న్యాచురల్ స్టార్ నాని హీరోగా వచ్చిన వి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ప్రస్తుతం శ్రీదేవి సోడా సెంటర్ సినిమా చేస్తున్నాడు. పలాస సినిమా దర్శకుడు కరుణ కుమార్ ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో ఆనంది నటిస్తోంది. ఆనంది గతంలో ఈరోజుల్లో, బస్టాప్ చిత్రాల్లో నటించింది. అయితే తాజాగా విడుదల చేసిన వీడియోలో లైటింగ్ సూరిబాబు.. శ్రీదేవికి సైట్ కొట్టడాన్ని చూపించారు. సుధీర్ బాబు సోడా తాగుతుంటే గొంతులో గోలి దిగుద్ది జాగ్రత్త...ఆ తర్వాత నీలాగే ఒకడు సోడా సోడా అని తిరిగితే సోడా తీసి వాడి నెత్తిమీద కొట్ట.. అప్పటి నుంచి అందరూ నన్ను సోడా శ్రీదేవి అంటున్నారు అంటూ సుధీర్ బాబుకు వార్నింగ్ ఇస్తుంది. ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.


TRIPURA
CONSTRUCTIONS
www.tripuraconstructions.com
sales@tripuraconstructions.com
hmda
Growing Global
TRIPURA's
Green
ALPHA
TELLAPUR
Near Manthan International School, Hyd.
VERTICAL
FOREST
THEMED
TOWNSHIP
2&3 BHK
FLATS
+91 - 7304025025


TRIPURA
Landmark-III
A MILESTONE OF A HOME
@ Bowrampet, Hyd
+91 - 9912969593
3BHK DUPLEX
VILLAS

RNI APTEL/ 2010 / 34498

NCC WISHES A PROMISING BRIGHTER NEW YEAR
HAPPY 2021 NEW YEAR

READY TO MOVE-IN




Toll-Free: **767-100-4000**

NCC Urban

## Enjoy Our Extended Special Offer New Blocks - 7 & 12

**PAY LITTLE**
**10% NOW**

**AVAIL MAX**
**80% LOAN**

**COMPLETE PAY**
**10% HANDOVER**

6 Blocks are Vibrant with Residents
Block-7 & 12 are open for Bookings

# NCC URBAN ONE

@ NARSINGI CIRCLE

Integrated township with gated community residential and commercial at the most happening place Narsingi Circle

RERA No: Po2400000379 For Blocks - 6, 8 & 12

| 3 & 4 BHK Luxury Units | All Premium Facilities | Excellent Lobbies Wide Corridors | Spacious Floor Plans | Lush Greens | Clubhouse with Amenities |
|---|---|---|---|---|---|

Block-5 in Hand Over Process
Block-6 is Nearing Completion
Blocks - 7 & 12 are Open for Bookings

## Premium Confominiums of 4 BHK Simplex & 5 BHK Duplex

NCC Urban Gardenia
@ GACHIBOWLI




Contact: **99498 33255, 80083 00381, 91001 77728, 70329 97961**

saleshyd@nccurban.com | www.nccurban.com

Hyderabad | Bengaluru | Chennai | Guntur | Kochi | Ranchi